క్లుప్తంగా

ఎల్ఓసీ అందజేత

మహదేవపూర్ : మండలంలోని కిష్టరావుపేటకు చెందిన సింగినేని సారక్క కేన్సర్‌తో బాధపడుతూ కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక సాయం కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించారు. దీంతో మంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 వేల ఎల్ఓసీని మంజూరు చేయించి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సన్మానం



మల్హర్ : మండలంలోని కొయ్యూరు సర్పంచ్ సిద్ధి లింగమూర్తి, ఉప సర్పంచ్ కొడురి మమతను బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ ఏర్పడిన కొయ్యూరు తొలి సర్పంచ్‌గా లింగమూర్తి, ఉప సర్పంచ్ మమత, పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. బీసీ సంఘం నాయకులు యాదండ్ల రామన్న, చిన్న మల్లయ్య, సమ్మయ్య, రాజయ్య, రవి, తిరుపతి, పోతురాజు, శంకర్, మహిళ నాయకురాలు రజిత పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన



మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీఓ పెద్ది అంజనేయులు అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట పీఆర్ఏఈ మాడిశెట్టి రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు. మండలంలోని యామన్‌పల్లిలో డ్రెయినేజీ నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీఓ పెద్ది అంజనేయులు ప్రారంభించారు.

పీఆర్‌టీయూలో చేరిక

టేకుమట్ల : పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జిలాల్ అధ్యక్షుడు బుచ్చిరాములు ఆధ్వర్యంలో పలు ఉపాధ్యాయ సంఘాల నుంచి ఉపాధ్యాయులు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పీఆర్‌టీయూ టీఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీఓ 317 సవరణతో పాటు, సీపీఎస్ రద్దు, పదోన్నతులు, బదిలీలు, స్పౌజ్ ఉద్యోగులకు అంతర్‌రాష్ట్ర బదిలీలు, డీఏల వంటి సమస్యల పరిష్కానికి కృషి చేస్తామన్నారు. పీఆర్‌టీయూ తెలంగాణ సంఘంలో చేరిన వారిలో దయాకర్, వేణు, సతీష్, మధుసూదన్‌రెడ్డి, చాగంటి ఆనంద్, రాజ్యలక్ష్మి, సంపత్, రఫీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు సత్యనారాయణ, ఉమాకర్‌రెడ్డి, అనంతరెడ్డి, చంద్రశేఖర్, రాకేష్‌రెడ్డి, పెద్ది రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మహదేవపూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత(బాలికల) పాఠశాలలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ మంగళవారం ఆవిష్కరించారు. సత్యం, కుమారస్వామి, అశోక్‌కుమార్, అనిల్‌కుమార్, శరత్, ప్రకాశ్, రాజయ్య, లక్ష్మి, సునీత, కల్యాణి, స్రవంతి, లీలారాణి పాల్గొన్నారు.

పరామర్శ

చిట్యాల : మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోశాల ఓదేలు ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పరామర్శించారు.

సెల్‌టవర్ ఎక్కి హంగామా

మహదేవపూర్ : మండలకేంద్రానికి చెందిన నవీన్ కులసంఘంలో డబ్బుల విషయంపై గొడవ జరిగింది. దీంతో మంగళవారం సాయంత్రం స్థానిక బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి హంగామా సృష్టించాడు. స్పందించిన ఎస్సై ప్రసాద్ టవర్ వద్దకు వెళ్లి కానిస్టేబుళ్ల ద్వారా యువకుడికి నచ్చజెప్పి కిందికి తీసుకువచ్చాడు. కుల సంఘంపై నవీన్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తికి గాయాలు

భూపాలపల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని మోరంచపల్లి గ్రామంలోని జాతీయరహదారిపై ఉన్న బ్రిడ్జిపై మంగళవారం సాయంత్రం చోట చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన బోగం రమేష్ భూపాలపల్లి నుంచి చల్లగరిగకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మోరంచపల్లి బ్రిడ్జిపై బైక్ అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, నాయకులు దేవన్, చల్లూరి మధు, శ్రీధర్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బుచ్చయ్య, రాంనేని రవీందర్, కొమురయ్య నాయకులు పాల్గొన్నారు.



మహదేవపూర్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ అరుణ



భూపాలపల్లి రూరల్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ప్రజాప్రతినిధులు

రేగొండ: గాంధీజీ సిద్ధాంతాలను ప్రతీ విద్యార్థి ఆచరించి జీవితంలో ముందుకు వెళ్లాలని రామన్నగూడెంతండా ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడారు. అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ సరస్వతీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాముత్తారం : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, పీఆర్ ఏఈ రమేష్‌బాబు, కొర్లకుంట సర్పంచ్ నవీన్, పంచాయతీ కార్యదర్శులు వేణు, శివశంకర్, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో వాసవీ క్లబ్, వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎంపీడీఓ నర్సింహమూర్తి, సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, వాసవీ క్లబ్, వైశ్య సంఘం సభ్యులు కుక్కడపు సత్యనారాయణ, ఒల్లాల రమేష్, నాగరాజు, రేపాల హరీష్, ఎల్లూరి శ్రీనివాస్, కుక్కడపు వేంకటేశ్వర్లు, అశోక్, యంసాని రమేష్, కొడిమ్యాల భాస్కర్, సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాటారం : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వైద్య



రేగొండ: రామన్నగూడెం తండా పాఠశాలలో..

ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు మౌనిక, సీహెచ్ఓ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ రాజు, ప్రిన్సిపాల్ విజయలలిత, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ విగ్రహానికి జెడ్పీటీసీ అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, సదశివ్, సదనందం, సంధ్య, స్వేత, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



మల్హర్: పూలమాల వేస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు



కాటారంలో..



మహాముత్తారంలో..

కుష్ఠు నిర్మూలనపై అవగాహన

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ.. స్పర్శ లేని తెల్ల మచ్చలు ఉన్నట్లయితే ఆరోగ్యశాఖ సిబ్బందికి తెలియజేసి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కుష్ఠు వ్యాధిపై అందరికి అవగాహన కల్పించేందుకు ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఏఎన్ఎంలు శ్రీలత, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

జంతువులపై ప్రేమ కలిగిఉండాలి

భూపాలపల్లి రూరల్ : ప్రతి ఒక్కరికీ జంతువులపై ప్రేమ కలిగి ఉండాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీదేవి అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జంతు సంక్షేమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తదితర జంతువులు మానవ జీవితంలో ఒక భాగమన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెంపుడు శునకాలకు యాంటిరేబిస్ టీకా వేయించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లోని పశు వైద్యశాలల్లో ఉచితంగా కుక్కలకు యాంటిరేబిస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి, వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభతో పాటు తదితరులు పాల్గొన్నారు.

యాంటిరేబీస్ టీకాలు

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటు, రామకిష్టాపూర్(టి) గ్రామంలో మంగళవారం పశువైద్యాధికారి వివేక్ ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు యాంటిరేబీస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతు సంరక్షణ వారోత్సవాల సందర్భంగా పెంపుడు జంతువుల (శునకాలు)లకు ఉచిత టీకాలు వేసినట్లు తెలిపారు. ఆయన వెంట గోపాల మిత్ర మేకల కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

బాల్య స్నేహితురాలికి చేయూత

మొగుళ్లపల్లి : మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన ముదురుకోళ్ల స్వరూప స్థానికంగా నివాసం ఉంటోంది. కాగా కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ.. మంచానికే పరిమితమైంది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది ఏర్పడడంతో ఆమెతో పాటు 2004–05లో ఇస్సిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదుకున్న బాల్య మిత్రులు రూ.35,000 ఆర్థికసాయం అందజేశారు. మిత్రులు రఘు, గణేష్, రమేష్, విజేందర్, మహేష్, నరేష్, క్రాంతి, సుమన్, ఉపేందర్, మధుకర్, రాజు, నాగరాజు, శ్రీనివాస్, సురేష్, అశోక్, వెంకటేష్, కృష్ణమాచారి, సుమన్, బలరెడ్డి, తిరుపతి, రఘుపతి, చిరంజీవి, స్వామి, ప్రవీణ్, కుమారస్వామి కల్యాణి, అరుణ, ధనలక్ష్మి, రజిత, శ్రీదేవి, స్వరాజ్య లక్ష్మి తదితరులు ఉన్నారు.



నగదు అందజేస్తున్న స్నేహితులు

లారీ డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

భూపాలపల్లి అర్బన్ : లారీ డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో లారీ డ్రైవర్లు, క్లీనర్లకు అవగాహన సదస్సును ఎస్సై శ్రావణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా డీఎస్పీ రాములు హాజరై మాట్లాడారు. మద్యం మత్తులో లారీలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

మల్హర్ : లారీ డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపొద్దని కాటారం సీఐ రంజిత్‌రావు డ్రైవర్లకు సూచించారు. మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాదాలపై లారీ డ్రైవర్లకు మంగళవారం సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డ్రైవర్లు లైసెన్స్‌లు, సరైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, సిబ్బంది, డ్రైవర్లు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ రంజిత్‌రావు

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై ప్రసాద్

మహదేవపూర్ : గ్రామస్తులు మావోయిస్టులకు సహకరిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్సై ప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవల్లో భాగంగా బొమ్మపూర్ గ్రామంలో మంగళవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. యువత వ్యసనాలకు బానిస కావొద్దన్నారు. మావోయిస్టుల గురించి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారత్న అవార్డుకు రవీందర్‌రెడ్డి ఎంపిక

భూపాలపల్లి అర్బన్: బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో విద్యారత్న జాతీయ అవార్డుకు మండలంలోని గొల్లబుద్దారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందల రవీందర్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ప్రకటించారు. హైదరాబాద్‌లో ఆహ్వాన పత్రాన్ని రవీందర్‌రెడ్డికి మంగళవారం అందజేశారు. రవీందర్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో చేరిన నాటి నుంచి ఉపాధ్యాయ వృత్తితో పాటు పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్నారని చెప్పారు. అక్షర దీపిక కార్యక్రమంలో వయోజనులకు విద్య అందించడం, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పలు పాఠశాలలను ఆదర్శవంతంగా మార్చినట్లు చెప్పారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రవీందర్‌రెడ్డి సేవలను అందించినట్లు తెలిపారు. సేవలను గుర్తించి జాతీయ విద్యారత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 11న తిరుపతిలో జరిగే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో విద్యారత్న నేషనల్ అవార్డును అందజేస్తున్నట్లు చెప్పారు.



ఆహ్వానపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ

ట్రాక్టర్‌ను ఢీకొట్టిన బస్సు

భూపాలపల్లి రూరల్ : ట్రాక్టర్‌ను బస్సు ఢీ కొట్టిన సంఘటన మంగళవారం భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కానుగుల నగేష్ పొలం పనులు చేసేందుకు ట్రాక్టర్‌ను రోడ్డుపై నిలిపాడు. ఈ క్రమంలో భూపాలపల్లి నుంచి ఆజాంనగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో ట్రాక్టర్ పక్కనే ఉన్న పొలంలో పడింది. బస్సు ముందు అద్దాలు పగినట్లు తెలిపారు. కాగా, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో గ్రామస్తులు, బస్సులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



పొలంలో పడిన ట్రాక్టర్



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

మహానుభావులను మరువొద్దు



చిట్యాల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మొగుళ్లపల్లి: ఛత్రపతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి : మహానుభావుల చరిత్రను నేటి ప్రజానీకం మరిచిపోకుండా వారు చూపిన మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రైతు రుణవిమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో ఆర్యక్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహం, తాపీమేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాలను వారు హాజరై ఆవిష్కరించారు. సర్పంచ్ మోటె ధర్మారావు, ఆర్య క్షత్రియ, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజల కోసం పని చేస్తానని, పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ ఫలాలను అందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, పీఆర్ డీఈలు వెంకటేశ్వర్లు, రవికుమార్, ఎంపీడీఓ రామయ్య, ఏపీఓ రామకృష్ణ, పీఆర్ ఏఈ తిరుపతి, సర్పంచ్ పులి సునీతఅంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

టేకుమట్ల : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రానున్న వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండల కేంద్రంలో మొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డిలు ఎమ్మెల్యేతో కలిసి సర్పంచ్‌లను సన్మానించి మెమోంటోలు అందజేశారు. అనంతరం టేకుమట్ల–రాఘవరెడ్డిపేట చలివాగులో నూతనంగా నిర్మించిన తాత్కాలిక మట్టి రోడ్డును ప్రారంభించారు. బండపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, ఎంపీడీఓ అనిత, తహసీల్దార్ మంజుల పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



అవగాహన కల్పిస్తున్న ఆంజనేయులు

మహదేవపూర్ : గిరిజన ఆశ్రమ పాఠశాలల సిబ్బంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆహార భద్రత అధికారి ఆంజనేయులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గిరిజన బాలుర వసతి గృహంలో ఆశ్రమ పాఠశాలల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శివరాణి, శారద, శివలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ నడిపించాలి



డీఎంకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్ : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కలెక్టరేట్ నుంచి ప్రతిరోజు సాయంత్రం హనుమకొండకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సు సర్వీస్ నడిపించాలని టీఎన్‌జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు రవి, సెక్రటరీ దశరథ రామారావు మంగళవారం కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఆర్టీసీ డీఎం లక్ష్మిరాజంలకు వినతిపత్రాలు అందజేశారు. మహమ్మద్ షఫీ, వేణు, శ్రావణ్, సతీష్, మహేందర్, శివ ఉన్నారు.

ఆగ్రోస్ కేంద్రాల తనిఖీ



లైసెన్స్ పత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కాటారం : మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ నాగరాజు, ఏఓ గిరి రామకృష్ణ తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని రెండు, గంగారంలోని ఓ ఆగ్రోస్ కేంద్రంలోని రికార్డులు, ఇంటి నంబర్, లైసెన్స్ పత్రాలను పరిశీలించారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

రేగొండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాజీ సర్పంచ్ ఎడెల్లి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు ఎడెల్లి వెంకట్‌రెడ్డి, ఎడెల్లి సునీల్ రెడ్డి మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు పాఠశాలలో శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడునూతుల నిశిధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు దేవేందర్, రాధాకృష్ణ, సంధ్యారాణి, అనసూయ, నాయకులు తూర్పాటి మల్లేష్, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.



శాలువాతో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు